## పద్మారావుగౌడ్‌కు..మద్దతుల వెల్లువ



సికింద్రాబాద్: చిలకలగూడలో పద్మారావుగౌడ్‌ను కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్న ఓయూ జేఏసీ నేతలు



సికింద్రాబాద్: చిలకలగూడలో పద్మారావుగౌడ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు



సికింద్రాబాద్: డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను ఎత్తుకొని ర్యాలీగా మసీదులోకి తీసుకొస్తున్న ముస్లిం సోదరులు



అడ్డగుట్ట: పద్మారావు గౌడ్‌కు మద్దతుగా మెట్టుగూడ డివిజన్ ఇన్‌చార్జ్ కిశోర్‌గౌడ్‌తో కలిసి ముస్లిం మత పెద్దలను కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్రార్ అల్‌హాక్, మహమ్మద్ ఇమ్తియాజ్, మహమ్మద్ అలీ తదితరులు





ఇంటింటి ప్రచారంలో భాగంగా మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ శైలజ, చిలకలగూడ కిందిబస్తీలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు

# అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యం

**రాష్ట్రంలో బీఆర్ఎస్, సికింద్రాబాద్‌లో పద్మారావు హ్యాట్రిక్ కొట్టడం ఖాయం: ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు**

ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్, నవంబర్ 24: మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పద్మారావును గెలిపించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి పిలుపునిచ్చారు. తార్నాక డివిజన్‌లోని ఓయూ క్యాంపస్ క్యాంప్ నంబర్ 6, టిప్పుఖాన్ మసీదు వద్ద బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పద్మారావును అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ముస్లిం సోదరులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. మసీదు ఇమామ్, మోజాలకు నెలవారి గౌరవ వేతనం అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాజా పాషా, యాకూబ్ అలీ, ఫయాక్, ఆయూబ్, నానునాయక్, అలీ, పాషా, ముజీబ్, బాషా, కృష్ణ పాల్గొన్నారు.

**చిలకలగూడ కిందిబస్తీలో..**

బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని,సీఎం కేసీఆర్ ,డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అన్నారు. డివిజన్ పరిధిలోని చిలకలగూడ కిందిబస్తీతో పాటు పలు ప్రాంతాల్లో నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఇంటింటికి వెళ్ళి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హేమ మాట్లాడుతూ..సికింద్రాబాద్ నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్ చేసిన అభివృద్ధే పద్మారావుగౌడ్ గెలుపునకు బాటలు వేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, పార్టీ నాయకులు

## మాణికేశ్వరీనగర్‌లో ఇంటింటి ప్రచారం

అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌కు మద్దతుగా తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కేసీఆర్ నాయకత్వంలోనే సంక్షేమ పథకాలు కొనసాగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

## బౌద్ధనగర్‌లో..

అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ తరపున బౌద్ధనగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారానికి స్థానిక కార్పొరేటర్ శైలజ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేస్తున్న పద్మారావుకే మరొకసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల్లో లభించే ఆదరణ చూస్తుంటే పద్మారావు హ్యాట్రిక్ కొట్టడం ఖాయమనిపిస్తోందన్నారు.



డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్ తదితరులు



డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత లైన్ బజార్ మసీదు దగ్గర ముస్లిం మైనార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి ఓట్లు అభ్యర్థించారు. అడ్డగుట్ట,నవంబర్ 24





వృద్ధుడికి మ్యానిఫెస్టో కరపత్రం అందజేస్తున్న ఆలకుంట హరి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నినదిస్తున్న ఆలకుంట హరి

